# జెన్ జీరో ఇంక్

## - నిర్మలాదిత్య



### నాంది

*(లక్ష్మి సైబర్ సెక్యూరిటీ రంగంలో పనిచేస్తూ, ప్రపంచంలోని ఆర్థిక నేరాలు, అవి చేస్తున్న ప్రముఖ రాజకీయ నాయకుల, వ్యాపార వేత్తల పేర్లు 'పనామా పేపర్స్' ద్వారా బయట పెట్టింది ("క్షీర సాగర మథనం" కౌముది జనవరి 2023 నుంచి జనవరి 2024 వరకు వచ్చిన సీరియల్ నవల).*

అటు తరువాత -

లక్ష్మి తండ్రి విశ్వం అనుకున్నట్లే, ఈ నేరాలు చేసిన వ్యక్తుల పేర్లు తెలిసిన తరువాత కూడా, ఎక్కడో ఒక ఐస్ లాండ్ ప్రధాని శిక్షించ బడడం తప్పితే, మిగిలిన వారందరూ బాగానే ఉన్నారు.

భారత దేశంలో ఉన్న పారిశ్రామిక వేత్త పి.ఎల్. (పనామా పేపర్లలో పేర్కొన బడిన నేరస్థుడు) ప్రభుత్వం సహాయం తో మరిన్ని పరిశ్రమలు నెలకొల్పి ప్రంపంచంలోని, బిల్ గేట్స్, ఎలన్ మస్క్ ల బిలియనీర్ల లిస్ట్ లో చేరి పోయాడు.

పి.ఎల్. కొడుకు అరసు(పనామా పేపర్లలో పేర్కొన బడిన నేరస్థుడు)తండ్రి అడుగుజాడల లో నడుస్తూనే ఉన్నాడు.

సిద్దార్థ(పనామా పేపర్లలో పేర్కొన బడిన నేరస్థుడు) పి.ఎల్ ఆర్థిక పెట్టు బడితో, తన కల్ట్ సినీ ఫ్యాన్స్ అండదండలతో భారత ప్రధాని పదవికి అతి చెరువులో ఉన్నాడు.

వినోద్ ప్రభుత్వ రంగంలో పని చేస్తూ, పి.ఎల్. లాంటి నేరస్తులను కేరీర్ మొత్తం పట్టుకోవాలని ప్రయత్నించి, విఫలమై రిటైర్ అయ్యి పోయాడు.

పి. ఎల్. స్నేహితుడు పీర్ క్యాన్సర్ తో చనిపోయాడు.

పీర్ కొడుకు డాక్టర్ సలీం తండ్రి క్యాన్సర్ కు కారణం పి.ఎల్ కంపెనీలు చేసిన కాలుష్యం అని తెలిసినా, పి. ఎల్. కట్టిన కొత్త పెద్ద హాస్పిటల్ కు డైరెక్టర్ కావడంతో, హామ్లెట్ మనస్తత్వం తో పని చేస్తూనే ఉన్నాడు.

పీర్ కూతురు ఆయషా, అరసు తో కలసి చదువుతున్నప్పుడు ప్రేమలో పడి, మనస్పర్థల వల్ల బ్రేక్ అప్ అయ్యి, ఆ అనుభవం నుండి కోలుకొని లక్ష్మి కంపెనీకి పని చేస్తున్నది. అరసు ఎప్పుడో ఒక సారి మనసు మార్చుకొని తిరిగి అమెరికాకి తన దగ్గర వస్తాడని ఆశ. అది ఒక గొంతెమ్మ కోరిక అని తనకి తెలుసు.

లక్ష్మి మియామీ నుండి తన కంపెనీ టాంప బే లోని వెస్లీ ఛాపెల్ అనే సబర్బ్ కు మారింది. ఫ్లోరిడా రాష్ట్రంలో పూర్తిగా దక్షిణంలో ఉన్న మియామీ కంటే రాష్ట్రం మధ్యలో ఉన్న టంపా బే తన బిజినెస్ కు మంచిదని పించింది. తూర్పున ఓర్లాండో ఒక గంట ప్రయాణం, ఉత్తరం గెయిన్స్ విల్, రాష్ట్ర రాజధాని టాళ్ళహస్సీ, జాక్సన్ విల్, దక్షిణాన నేపుల్స్, మియామీ అన్నీ కారులో కొన్ని గంటల ప్రయాణాలే. పొద్దున్న పోయి పని చూసుకొని సాయంత్రానికి వచ్చేయ వచ్చు.

అలానే తండ్రి నివసిస్తున్న టార్పాన్ స్ప్రింగ్స్, బీచ్ టౌన్ లు క్లియర్ వాటర్, సెయింట్ పీటర్స్ బర్గ్, సరసోట అన్నీ లక్ష్మి ఉంటున్న వెస్లీ ఛాపెల్ కు ఒక గంట లోపు దూరంలోనే ఉన్నాయి. ఇవన్నీ టాంప బే సబర్బ్ లు.

లక్ష్మి తను టాంప బే మారడంతో కొత్త కంపెనీ జెన్ జీరో ఇంక్ పెట్టింది. ఆయషా, లక్ష్మి లకు కొత్త పనులు, ప్రాజెక్టులు వస్తూనే ఉన్నాయి. చేసిన ప్రతీ పని గొప్పగా చేయడం వల్ల కంపెనీకి పేరు రావడంతో బాటు మరింత ఛాలెంజింగ్ పనులు వస్తున్నాయి.

జెన్ జీరో ఇంక్ పనిచేసే ప్రాజెక్ట్ లు సామాన్యులకు అంతుబట్టని రహస్య ప్రపంచంలోనే ... )

***లక్ష్మి సైబర్ సెక్యూరిటీ రంగంలో పనిచేస్తూ, ప్రపంచంలోని ఆర్థిక నేరాలు, అవి చేస్తున్న ప్రముఖ రాజకీయ నాయకుల, వ్యాపార వేత్తల పేర్లు 'పనామా పేపర్స్' ద్వారా బయట పెట్టింది ("క్షీర సాగర మధనం" కౌముది జనవరి 2023 నుంచి జనవరి 2024 వరకు వచ్చిన సీరియల్ నవల).***

అటు తరువాత -

లక్ష్మి తండ్రి విశ్వం అనుకున్నట్లే, ఈ నేరాలు చేసిన వ్యక్తుల పేర్లు తెలిసిన తరువాత కూడా, ఎక్కడో ఒక ఐస్ లాండ్ ప్రధాని శిక్షించ బడడం తప్పితే, మిగిలిన వారందరూ బాగానే ఉన్నారు.

భారత దేశంలో ఉన్న పారిశ్రామిక వేత్త పి.ఎల్. (పనామా పేపర్లలో పేర్కొన బడిన నేరస్థుడు) ప్రభుత్వం సహాయం తో మరిన్ని పరిశ్రమలు నెలకొల్పి ప్రపంచంలోని, బిల్ గేట్స్, ఎలన్ మస్క్ ల బిలియనీర్ల లిస్ట్ లో చేరి పోయాడు.

పి.ఎల్. కొడుకు అరసు(పనామా పేపర్లలో పేర్కొన బడిన నేరస్థుడు)తండ్రి అడుగుజాడల లో నడుస్తూనే ఉన్నాడు.

సిద్దార్థ్(పనామా పేపర్లలో పేర్కొన బడిన నేరస్థుడు) పి.ఎల్ ఆర్థిక పెట్టు బడితో, తన కల్ట్ సినీ ఫ్యాన్స్ అండదండలతో భారత ప్రధాని పదవికి అతి చేరువులో ఉన్నాడు.

వినోద్ ప్రభుత్వ రంగంలో పని చేస్తూ, పి.ఎల్. లాంటి నేరస్తులను కేరీర్ మొత్తం పట్టుకోవాలని ప్రయత్నించి, విఫలమై రిటైర్ అయ్యి పోయాడు.

పి. ఎల్. స్నేహితుడు పీర్ క్యాన్సర్ తో చనిపోయాడు.

పీర్ కొడుకు డాక్టర్ సలీం తండ్రి క్యాన్సర్ కు కారణం పి.ఎల్ కంపెనీలు చేసిన కాలుష్యం అని తెలిసినా, పి. ఎల్. కట్టిన కొత్త పెద్ద హాస్పిటల్ కు డైరెక్టర్ కావడంతో, హామ్లెట్ మనస్తత్వం తో పని చేస్తూనే ఉన్నాడు.

పీర్ కూతురు ఆయషా, అరసు తో కలసి చదువుతున్నప్పుడు ప్రేమలో పడి, మనస్పర్థల వల్ల బ్రేక్ అప్ అయ్యి, ఆ అనుభవం నుండి కోలుకొని లక్ష్మి కంపెనీకి పని చేస్తున్నది. అరసు ఎప్పుడో ఒక సారి మనసు మార్చుకొని తిరిగి అమెరికాకి తన దగ్గర వస్తాడని ఆశ. అది ఒక గొంతెమ్మ కోరిక అని తనకి తెలుసు.

లక్ష్మి మియామీ నుండి తన కంపెనీ టాంప బే లోని వెస్లీ ఛాపెల్ అనే సబర్బ్ కు మారింది. ఫ్లోరిడా రాష్ట్రంలో పూర్తిగా దక్షిణంలో ఉన్న మియామీ కంటే రాష్ట్రం మధ్యలో ఉన్న టంపా బే తన బిజినెస్ కు మంచిదని పించింది. తూర్పున ఓర్లాండో ఒక గంట ప్రయాణం, ఉత్తరం గెయిన్స్ విల్, రాష్ట్ర రాజధాని టాళ్ళహస్సీ, జాక్సన్ విల్, దక్షిణాన నేపుల్స్, మియామీ అన్నీ కారులో కొన్ని గంటల ప్రయాణాలే. పొద్దున్న పోయి పని చూసుకొని సాయంత్రానికి వచ్చేయ వచ్చు.

అలానే తండ్రి నివసిస్తున్న టార్పాన్ స్ప్రింగ్స్, బీచ్ టౌన్ లు క్లియర్ వాటర్, సెయింట్ పీటర్స్ బర్గ్, సరసోట అన్నీ లక్ష్మి ఉంటున్న వెస్లీ ఛాపెల్ కు ఒక గంట లోపు దూరంలోనే ఉన్నాయి. ఇవన్నీ టాంప బే సబర్బ్ లు.

లక్ష్మి తను టాంప బే మారడంతో కొత్త కంపెనీ జెన్ జీరో ఇంక్ పెట్టింది. ఆయషా, లక్ష్మి లకు కొత్త పనులు, ప్రాజెక్టులు వస్తూనే ఉన్నాయి. చేసిన ప్రతీ పని గొప్పగా చేయడం వల్ల కంపెనీ కి పేరు రావడంతో బాటు మరింత ఛాలెంజింగ్ పనులు వస్తున్నాయి. లక్ష్మి బాయ్ ఫ్రెండ్ లారెన్స్ ఎఫ్.బి.ఐ కి పనిచేస్తున్నాడు.

జెన్ జీరో ఇంక్ పనిచేసే ప్రాజెక్ట్ లు సామాన్యులకు అంతుబట్టని రహస్య ప్రపంచంలోనే ... )

# ‘ఎంత చెలి పడెను, ఈ మానస చెలిలో ‘

## (ముగింపు)

(జరిగిన కథ: వాంటేజ్ గ్రూపు కంపెనీల కంప్యూటర్ సిస్టమ్ లను, ఎవరో నేరస్థులు తమ ఆధీనంలో తీసుకొని, ‘డబ్బులు ఇస్తే కానీ తిరిగి ఇవ్వమని ‘ రాన్సం ఎటాక్ కు గురి చేశారు. ఎఫ్ బి ఐ లో పని చేస్తున్న లారెన్స్ కు ఈ కేసు నేర పరిశోధనకై వచ్చింది. లారెన్స్ థాంక్స్ గివింగ్ వారాంతం తల్లి తండ్రులకు తన గర్ల్ ఫ్రెండ్ లక్షి ని పరిచయం చేసి వారితో పండుగ జరుపుకుందాం అని అయోవా రాష్ట్రం లోని పెల్ల నగరానికి లక్షి తో సహా బయలు దేరాడు. దారిలో లక్షి కి తన కజిన్ సూరి నుండి ఫోన్ వచ్చింది. సూరి తనను లక్షి పేరుతో ఎవరో వాట్సప్ చాట్ లో కలిసి ఐదు లక్షల రూపాయలు కొట్టేసారని చెప్పాడు. )

లక్షి లారెన్స్ తో సూరి మోసపోవడం గురించి చెప్పింది. ఏదో కాల్ సెంటర్ ఫ్రాడ్ లాగా ఉంది అని లారెన్స్ అన్నాడు. లక్షి కి జిమ్మి గుర్తుకు వచ్చాడు. తరువాత ఏమి చేయ వచ్చో అర్థం అయ్యింది.

ఇంతలో లారెన్స్ వాళ్ళ ఇంటి కి వచ్చేసారు. కారు ఇంటి దగ్గర పార్క్ చేశాడు. మామూలు ఇండ్ల కంటే కొంచెం భిన్నంగా ఉంది. అది నాస్టాలజియా తో కట్టిన డచ్ పోకడలున్న ఇల్లులా ఉంది. ఆ వీధి లో ఉన్న ఇండ్లు అన్నీ అలానే ఉండి ఒక డచ్ పల్లె కు వచ్చేసామో అన్న అనుభూతిని కలుగజేస్తున్నది. దానికి తోడు ఆ ఇండ్లన్ని ఒక చిన్న సరస్సు చుట్టూ కట్టారు. అందులో ఒక మూల విండ్ మిల్ కూడా కట్టారు. అదీ పాతకాలం డచ్ విండ్ మిల్. ఆ విండ్ మిల్ రెక్కలు గాలికి బద్ధకంగా తిరుతుంటే, కాలం వెనక్కు తిరిగి నెదర్లాండ్స్ కు వెళ్ళినట్లుంది.

“నవంబర్ లో వచ్చావు. అదే మే లో వచ్చి ఉంటే ప్రతీ ఇంటి చుట్టూ, ఈ సరస్సు చుట్టూ, రోడ్డు పక్కన, వచ్చే టూలిప్ పూలతో ఎంత రంగుల మయంగా, అందంగా ఉండేదో తెలుసా,” అన్నాడు లారెన్స్ కారు దిగి.

“వచ్చే సంవత్సరం ట్రిప్ ఆ టైమ్ లో ప్లాన్ చేద్దాంలే,” అంటూ లక్షి కూడా కారు దిగి, లారెన్స్ తో బాటు, ఇంటి వైపు అడుగు వేసింది. లారెన్స్ తల్లి తండ్రులు అప్పటికే ఇంటి బయటకు వచ్చి ఆప్యాయత, నవ్వు నిండిన ముఖాల తో ఎదుర్కోలు పలికారు. లారెన్స్ వాళ్ళిద్దరినీ హగ్ చేసుకొని, లక్షి ని పరిచయం చేశాడు.

లారెన్స్ అమ్మ పేరు జూలియా, నాన్న పేరు బార్ట్. జూలియా వెంట్రుకలు పూర్తిగా నెరిసి పోయాయి. బార్ట్ జుట్టు పెప్పర్, సాల్ట్ మిశ్రమంగా ఉంది.

ఇంటి లోపల బార్ట్ వాళ్ళ నాన్న, లారెన్స్ తాత లీవై ఒక రాకింగ్ చైర్ లో కూర్చుని ఏదో చదువుతున్నాడు. లారెన్స్ రాగానే పుస్తకం పక్కన బెట్టి, కళ్ళు చికిలించి పెద్ద నవ్వుతో చేతులు చాచాడు. లారెన్స్ కూడా పెద్దగా నవ్వుతూ మోకాలు మీద కూర్చుని, లీవై ను గట్టిగా హత్తుకున్నాడు. లక్ష్మి కూడా అదే పని చేసింది. లీవై ఆ వీధి లోనే మరో ఇంట్లో ఉంటాడట. థాంక్స్ గివింగ్ అని లారెన్స్ వాళ్ళింటికి వచ్చాడు.

లారెన్స్ ఇద్దరి సూట్ కేస్ లు తన రూంలో పెట్టాడు. ఆ రూములో ఉన్న బొమ్మలు, పోస్టర్లు లారెన్స్ చిన్నతనం గురించి నిశ్శబ్దంగా నే లక్ష్మి తో పంచుకున్నాయి.

ఫ్రెష్ అయ్యి లక్ష్మి క్రిందికి పోతే లారెన్స్ వాళ్ళమ్మ జూలియా ఊతప్పం లాంటి ది పొయ్యి మీద పెనం బెట్టి చేస్తున్నది.

లక్ష్మి ముఖం చూసి, “లారెన్స్ కు చాల ఇష్టం. పానెక్కోకన్, “ అంది జూలియా.

“మా ఇంట్లో కూడా ఇలాంటివే చేస్తాము. ఊతప్పం అంటాం,” అంటూ లక్ష్మి నవ్వింది,”మా ఇంట్లో అయ్యితే మరింత స్పైసీగా చేస్తారేమో.”

లారెన్స్ , లక్ష్మి చేరో రెండు పానెక్కోకన్ లు తింటూ లారెన్స్ పేరెంట్స్ బార్ట్, జూలియా లతో కబుర్లు వేసుకున్నారు. లక్ష్మి తరువాత జూలియాకు తనే అక్కడున్న పిండి తీసి పానెక్కోకన్లు చేసి వడ్డించింది.

అలా బ్రంచ్ తరువాత, లక్ష్మి లారెన్స్ రూమ్ కు చేరి నాన్న విశ్వం, అమ్మ సీతలతో మాట్లాడింది. లారెన్స్ తల్లి, తండ్రులు, వారున్న ఇంటి గురించి చెప్పింది.

లారెన్స్ సూరి విషయం లక్ష్మి కి గుర్తు చేశాడు. లక్ష్మి గుర్తుండి, ‘అదే చేయాలనుకుంటున్నాను’ అని జిమ్మి కి ఫోన్ చేసింది. సైబర్ క్రైమ్ లో తో పరిచయం ఉన్న వారందరికీ జిమ్మి గురించి తెలుసు. అతను కాల్ సెంటర్ లలో పని చేసే మోసగాళ్లను, వారి ముఖాలను, వారి ఆఫీసు వాతావరణాన్ని వారి కంప్యూటర్ కెమరాల ద్వారానే రికార్డు చేసి, ప్రభుత్వ నేర పరిశోధకులకు అప్పగించిన ఉద్దాంతాలన్నీ తన యూ ట్యూబ్ చానెల్ లలో వివరించాడు. లక్ష్మి కూడా అలాంటి నేర పరిశోధనలో నే పని చేస్తుంది కాబట్టి, జిమ్మి తో బాగా పరిచయం. అప్పుడప్పుడు ఫోన్ చేసి మాట్లాడుకుంటారు.

"జిమ్మి, నేను లక్షి  ని మాట్లాడుతున్నాను. హౌ ఆర్ యూ?" లక్షి , లారెన్స్ కూడా వినాలి అన్నట్లు స్పీకర్ ఫోన్ లో పెట్టింది.

"హల్లో లక్షి . నేను బాగానే ఉన్నాను. ఎన్టీ లేటెస్ట్?"

లక్షి  సూరి మోసపోయిన విషయం చెప్పింది.

"ఒక సారి డబ్బు ఈ కాల్ సెంటర్ గ్యాంగ్ లకు పంపించేసాక, తిరిగి రావడం కష్టం. కానీ మనం ఇలాంటి నేరాలు ఆపడానికే పని చేస్తున్నాము కాబట్టి వీళ్ళను ప్రభుత్వాధికారులకు పట్టి అప్పగించడానికి ప్రయత్నించ వచ్చు," అన్నాడు జిమ్మి.

"కానీ సూరిని మోసం చేసిన గ్యాంగ్ నే పట్టడం ఎలా? మరో కాల్ సెంటర్ గ్యాంగ్ మీద మన వల పోతే? "

"అలా జరగడానికి అవకాశాలు ఉన్నాయి. కానీ సూరికి నీ ప్రొఫైల్ వివరాలు, నీ వీడియో చూపి,  ఆ క్రిమినల్ గ్యాంగ్ మోసాగించారు కాబట్టి, నీ పని కొంత సులువు కావచ్చు. నీవు సూరి ఫేస్ బుక్, ఇన్స్టాగ్రం అకౌంట్లో పెట్టిన పోస్టులకు నీ లైకులు, కామెంట్లు ఎక్కువగా పెట్టు. మీ ఇద్దరి అక్కౌంట్లు వారి టార్గెట్ లిస్టు లో ఉన్నాయి కాబట్టి, నా అంచనాలు తప్పక పోతే, నిన్ను సూరి తరఫున ఆ గ్యాంగ్ కాంటాక్ట్ చేయాలి, నిన్ను సూరి అడిగినట్లు డబ్బు పంపించమని అడగాలి."

"వారిని అప్పుడు ఎలా పట్టుకోవడం?"

"అలా ఆ క్రిమినల్స్ సూరి లాగా నటించి కాంటాక్ట్ చేసినప్పుడు, నేను చెప్పినట్లు వాళ్ళతో మాటలు పెట్టుకొని, వారి ఫోన్ లేక కంప్యూటర్ పైన నేను పంపిన ప్రోగ్రాం నడుపు. దానితో వాళ్ళ ఫోన్, కంప్యూటర్ పూర్తిగా నీ అధీనంలోకి వచ్చేస్తుంది. ఆ ఫోన్, కంప్యూటర్ కెమెరాల ద్వారా, నీతో మాట్లాడుతున్న నేరస్తుని ముఖం, అతను పని చేస్తున్న ఆఫీసు వాతావరణం, అతని చుట్టు పక్కల కూర్చున్న వారి ముఖాలు కూడా రికార్డ్ చేసి మనం ఆ దేశం, మీ దేశం ప్రభుత్వాధికారులకు అప్పగించ వచ్చు. ఆ ప్రయత్నంలో మీ సూరి డబ్బులు కూడా కొంతైనా దొరుకవచ్చు."

"థాంక్స్ జిమ్. ఆ ప్రోగ్రాం పంపించు. ఏమి చేయాలో నాకు అర్థం అయ్యింది. కనీసం సూరిని టార్గెట్ చేసిన వారిని పట్టుకొని వాళ్ళు ఇంకెవర్ని మోసం చేయకుండా చూస్తాను," అని వీడ్కోలు తీసుకుంది లక్షి .

లారెన్స్, రూం కిటికీలో నుంచి ఎదురుగా సరస్సు, ఆకులు రాలి మోడు కొమ్మలతో ఉన్న చెట్లు, డచ్ విండ్ మిల్ చూస్తూ, మరో లోకంలో విహరిస్తున్నట్లని పించింది.

“నెదర్ లాండ్ లో ఉన్నట్లే ఉంది కదా,” అన్నాడు లారెన్స్.

“అవును. ఇప్పుడే ఇంత అందంగా ఉంటే నువ్వన్నట్లు ఆ సరస్సు చుట్టూ రంగు రంగుల టూలిప్ పూలతో ఉన్నప్పుడు ఇంకెంత అందంగా ఉంటుందో కదా” అంది లక్షి .

బలవంతంగా కళ్ళు తిప్పి మళ్లీ తన మెయిల్ చూసింది.

“జిమ్మి ప్రోగ్రాం, దానిని నడపడానికి సూచనలు పంపాడు. సూరి సోషల్ మీడియా అకౌంట్లు వెదికి వాటిలో కామెంట్లు , లైక్ లు పెట్టాలి,” అంటూ ఆ పని మొదలెట్టింది లక్షి . ఆ పని పూర్తి అయ్యాక తను కూర్చున్న టేబిల్ వెనక్కి తిరిగి చూస్తే, బెడ్ మీద పడుకొని, ఎదురు గా ఉన్న టీ వి లో ఏదో ప్రోగ్రాం చూస్తున్నాడు లారెన్స్.

“ఏం చూస్తున్నావు. మరో డాక్యుమెంటరీ నా?” లక్షి లారెన్స్ కప్పుకున్న దుప్పటి తీసి, తాను ఆ దుప్పటి క్రింద దూరి, లారెన్స్ భుజం మీద తలపెట్టి టీ వీ లో వస్తున్న కార్యక్రమం అందుకోవడానికి ప్రయత్నించింది.

“తెరనోస్ కేసు మీద డాక్యుమెంటరి. ఒక్క చుక్క రక్తంతో మనుష్యులలో ఉన్న రోగాలు కనుక్కొనే మెషీన్ అని వాల్ గ్రీన్ లాంటి పెద్ద సంస్థలనే మోసం చేసింది ఎలిజబెత్ హోల్మ్స్. తను స్టాన్ఫోర్డ్ గ్రాడ్యుయేట్ తెలుసా,” అన్నాడు లారెన్స్.

“ఈ దేశంలో ఉంటూ, ఎలిజబెత్, తెరనోస్ గురించి వినక పోవడమా? విన్నాను. అదేంటో మరీ తెలివైన వారు కొందరు నేరాలు చేయడానికి మగ్గు చూపెడతారు. “

“వాళ్ళ తెలివి పరీక్షించు కోవడానికి అదో థ్రిల్లింగ్ మార్గమేమో?”

ఆ డాక్యుమెంటరీ అయ్యిపోయిన వెంటనే లారెన్స్ మరొకటి వెదకడం మొదలెట్టాడు. లక్షి జూలియా ఏమి చేస్తున్నదో చూద్దామని కింద కిచెన్ కు పోయింది. “నేనూ వస్తానుండు,” అంటూ లారెన్స్ లక్షి వెంబడి కిందికి మెట్లు దిగాడు.

జూలియా, బార్ట్ క్రింద డ్రాయింగ్ రూం లో కూర్చుని టి వి చూస్తున్నారు. లక్షి , లారెన్స్ లను చూడ గానే టి వి ఆపేసి కబుర్లలో పడ్డారు. జూలియా లక్షి నీ తన పక్కన కూర్చోబెట్టుకున్నది. తరువాత లారెన్స్ మధ్యాహ్నం లంచ్ బయట రెస్టారెంట్ లో తిందాం అనడం తో అందరూ బార్ట్ ట్రక్ లో బయలు దేరారు. నాలుగు వీధులు దాటితే, పెల్ల డౌన్ టౌన్

వచ్చేస్తుంది. ఒక పెద్ద చతురస్ర ఆకారంలో ఆ ఊరు మధ్య ఉన్న ఉద్యానవనం. ఆ ఉద్యానవనం చుట్టూ నలు వైపులా రోడ్డు, ఆ రోడ్డుకు అటు వైపు పాత కట్టడాలలో ఉన్న రెస్టారెంట్ లు, షాప్ లు, ఆఫీసులు.

బార్ట్ ఒక రెస్టారెంట్ ముందు ట్రక్ పార్క్ చేసి, "చిన్నప్పుడు పిల్లలను ఎక్కువగా ఇక్కడికే తెచ్చేవాళ్ళం," అన్నాడు లక్ష్మి ని చూసి.

రెస్టారెంట్ లో డచ్ వంటకాలు చాలానే ఉన్నాయి. జూలియా వాటిని ఎలా చేస్తారో చెప్పుతూ, లారెన్స్ ఎక్కువ ఇష్ట పడే వాటిని కూడా చెప్పింది. బార్ట్ తాను పెళ్లికి ముందు మిలటరీ లో పని చేసే వాడినని, అప్పుడు ఫిలిప్పీన్స్ లో పోస్టింగ్ చేసినప్పుడు అటు వైపు ఫుడ్ తినే అవకాశం వచ్చిందని, ఆ అనుభవాలు చెప్తూ ఇండియా ఫుడ్ గురించి లక్ష్మి ని అడిగాడు. లక్ష్మి , లారెన్స్ ఇద్దరూ ఇండియా వంటకాల గురించి మాట్లాడ సాగారు.

"మీరు చెప్పిన ఐటమ్స్ ఇక్కడ దగ్గర్లో ఉన్న ఇండియన్ రెస్టారెంట్ లో చూడ లేదే?" అంది జూలియా

"ఇక్కడా ఇండియన్ రెస్టారెంట్ ఉందా?" అడిగింది లక్ష్మి .

"ఈ ఊళ్ళో ఉన్న పెద్ద లిక్కర్ షాప్ ఒక సర్దార్జి ది తెలుసా," నవ్వుతూ చెప్పాడు లారెన్స్,"దగ్గర్లోనే గ్రిన్నెల్ కాలేజి ఉంది. చాలా మంది ఇండియన్ లు అక్కడ చదువుతున్నారు. ఆ ఊరు పక్కనే పోతున్న హై వే దగ్గర ఈ మధ్యలో ఒక ఇండియన్ రెస్టారంట్ పెట్టారులే. ఎక్కువగా చాట్ ఐటెమ్లు అమ్ముతుంటారు."

లక్ష్మి కి అర్థమై," జూలియా, ఆ రెస్టారంట్ ఉత్తర ఇండియా వంటకాలను చేస్తున్నది," అంటూ ఇండియా లో ఉన్న రక రకాల వంటల గురించి చెప్పింది.

అలా మాటలతో లంచ్ అయ్యాక, లారెన్స్ ఇక్కడే లక్ష్మి , తను కొంత సేపు తిరిగి ఇంటికి నడిచే వస్తాం అని బార్ట్ తో చెప్పి వీడ్కోలు తీసుకున్నాడు.

టౌన్ స్క్వేర్ చుట్టూ అక్కడున్న యాంటిక్ షాప్ ల చూస్తూ తిరిగి, అలానే అక్కడి నుంచి కొంత దూరం నడిచి లారెన్స్ హై స్కూల్ చూసి, ఇంటికి చేరుకున్నారు లారెన్స్ లక్ష్మి లు. లారెన్స్ భుజం క్రింద చేయి వేసి హుక్ లాగా పట్టుకుని లారెన్స్ తో నడుస్తుంటే దూరాలు పెద్దగా తెలియలేదు లక్ష్మి కి. పైగా ఫాల్ ముగిసి, వింటర్ లో అడుగు పెడుతుండడం వల్ల, సూర్యుని వెచ్చని కిరణాల క్రింద అలా నడవడం బాగానే ఉందనిపించింది.

తరువాత సమయం ఇట్టే గడిచిపోయింది. సాయంత్రం, జూలియా మరుసటి రోజుకోసం చేస్తున్న వంటకాలకు అందరూ కలిసి సహాయ పడ్డారు.

మరుసటి రోజు, పక్క ఊళ్ళో ఉన్న లారెన్స్ అన్న, అక్కలు వాళ్ళ కుటుంబాలతో వచ్చారు.

థాంక్స్ గివింగ్ వంటలు, వడ్డనలు, తినడం తోనే సరి పోయింది. టర్కీ, ఉడకబెట్టిన బంగాళదుంపలు, క్రేన్ బెర్రీ పై లాంటి థాంక్స్ గివింగ్ వంటకాలతో బాటు, మరి కొన్ని డచ్ వంటలు కూడా వండింది జూలియా. అందులో పొఫ్ఫెట్జెస్ చేస్తుంటే ఇంట్లో చేసే గుంత పొంగణాలే గుర్తుకు వచ్చాయి లక్ష్మి కి. పెనం కూడా అలానే ఉంది.

పండుగ లంచ్ తో బాటు, లారెన్స్ ను, ముఖ్యంగా లక్ష్మి ని చూడడానికి వచ్చిన లారెన్స్ అక్క, అన్న వాళ్ళ కుటుంబాలతో ఆ రోజు సరదాగా గడిచిపోయింది. కాదంటే లక్ష్మి ఈ సారి థాంక్స్ గివింగ్ కి రావడం, పరిచయం కావడం మొత్తం కుటుంబానికి ఆనంద దాయకం అయ్యింది. అలానే లక్ష్మి కి లారెన్స్ కుటుంబాన్ని కలవడం, లారెన్స్ అన్నా, అక్కల పిల్లలను కలిసి వారితో ఆడుకోవడం కూడా నచ్చింది.

మధ్యాహ్నం లంచ్ కు వచ్చిన వారందరూ ఇళ్లకు సాయంత్రం వెళ్లిన వెంటనే జూలియా బార్ట్ లు రెస్ట్ తీసుకుంటాం అంటూ వారి రూం కు వెళ్లి పోయారు. లక్ష్మి , లారెన్స్ ల కు రాత్రి తినాలనిపించలేదు. డ్రాయింగ్ రూం లో వుండగానే లక్ష్మి కి ఫోన్ లో మేసేజి వచ్చినట్లు రింగ్ టోన్ వచ్చింది. ఫోన్ చూస్తే వాట్సప్ లో వాట్సప్ వాళ్ళే కాంటాక్ట్ చేస్తున్నట్లు మెసేజ్. లారెన్స్ కు చూపెట్టింది లక్ష్మి . ఇద్దరు నవ్వుకుని గబ గబ మెట్లు ఎక్కి తమ రూం కు వెళ్లారు. లక్ష్మి తన వెంట తెచ్చుకున్న లాప్ టాప్ తీసి టేబిల్ మీద పెట్టి వాట్సప్ కు వెళ్ళింది. లారెన్స్, లక్ష్మి పక్కనే కూర్చున్నాడు.

తమను కాంటాక్ట్ చేస్తున్నది ఫేక్ ప్రొఫైల్ అని ఇద్దరికీ తెలిసిపోయింది. వాట్సప్ వాళ్ళు అలా కాంటాక్ట్ చేయరు. కానీ వాడి తో మాటలు బెట్టుకొని, వాడు, వాడు చేస్తున్న కంపెనీని పట్టుకోవడం అవసరం లక్ష్మి కి. దాని వల్ల మరికొందరు మోసపోకుండా ఆపేయవచ్చు.

“ఎంటి వాట్సప్ లోనే మాట్లాడుతున్నావు.?” అడిగింది లక్ష్మి .

“లక్ష్మి , నేను వాట్సప్ సెక్యూరిటీ లో పని చేస్తుంటాను. మీ ఫ్రెండ్ సూరి తెలుసు కదా. ఆయన అకౌంట్ హెక్ అయ్యింది. ఆ అకౌంట్ నుంచి మీ అకౌంట్ లో కి వైరస్ పాకింది. నేను ఇప్పుడే లింక్ పంపిస్తాను. దాన్ని నొక్కితే ఆ వైరస్

ను మీ ఫోన్ లో నుండి తొలగించే సాఫ్ట్వేర్ మీరు డౌన్ లోడ్ చేసుకోవచ్చు," అవతల మోసగాడు, వాట్సప్ ఉద్యోగిగా లక్ష్మి నమ్మడానికి తన శాయ శక్తుల అవస్థ పడుతున్నాడు.

"దాని కేమి తప్పకుండా," అంటూ సమాధానం ఇచ్చి లక్ష్మి , జిమ్మి చెప్పినట్లు అతని పంపిన సాఫ్ట్వేర్ తనతో మాట్లాడుతున్నతని ఫోన్ కి పంపింది.

ఆ సాఫ్ట్వేర్ వెంటనే తన పని ఆరంభించి అవతల తనతో మాట్లాడుతున్న తని ముఖం తన ఫోన్ తెరమీదకు తెచ్చేసింది. అవతల మాట్లాడుతున్నతను ఒక కంప్యూటర్ లో నుంచి మాట్లాడుతున్నాడు. జిమ్ ఇచ్చిన సాఫ్ట్వేర్ అతని కంప్యూటర్ లోకి ప్రవేశించి, అతని కంప్యూటర్ మొత్తం లక్ష్మి అదుపులోకి తెచ్చి వేసింది. అది చూస్తున్న లారెన్స్ ముఖంలో చిరు నవ్వు వెలిగింది.

తమతో మాట్లాడుతున్న వాడే కాక వాడితో బాటు చాల మంది పని చేస్తున్నారు. అదో కాల్ సెంటర్ లాగా అనిపించింది. ఆ కాల్ సెంటర్ లో వాళ్ళు భారతీయులు లాగానే ఉన్నారు. ఆ కాల్ సెంటర్ ఇండియా లో ఉన్నట్లు అనిపించింది. కానీ వాళ్ళు మాస్క్ చేసిన ఐ.పి. అడ్రెస్స్ విప్పి చూస్తే, ఆ కాల్ సెంటర్ ఏదో తూర్పు ఐరోపా దేశంలో ఉన్నట్లు తెలుస్తున్నది. ఎందుకో వాళ్ళందరూ ఏదో పెద్ద స్ట్రెస్ లో పని చేస్తున్నట్లనిపించింది.

కాల్ సెంటర్ వాడు సందేహ పడకుండా వాడికి కనపడేటట్లు ఒక సాండ్ బాక్స్ లాంటి వాతావరణం లక్ష్మి ఉపయోగిస్తున్న సాఫ్ట్వేర్ కల్పించింది. అంటే ఆ సాఫ్ట్వేర్, ఆ కాల్ సెంటర్ వాడి కంప్యూటర్ పూర్తి గా లక్ష్మి ఆధీనం లోకి తెచ్చి, వాడికి లక్ష్మి ఫోన్ తన చేతుల్లోకి వచ్చిందనే భ్రమ మిగిల్చింది.

"మీరు స్క్రీన్ చూస్తున్నారుగా. మీ ఫోన్ ఇప్పుడే ఇన్ఫెక్ట్ చేసాను. మీ ఫోన్, దానితో బాటు మీ ఇంట్లో వైఫై పైన కనెక్ట్ అయ్యిన ప్రతీ పరికరం ఇన్ఫెక్టు అయ్యింది."

"ఇదేదో అర్థం కావటం లేదు. నేను ఏమి చేయాలి?"

"మీరు పరికరానికి 99 డాలర్లు కడితే గాని మేము రిపేర్ చేయలేము. మీరు ఆన్లైన్ లో గిఫ్ట్ కార్డు కొని ఆ లింక్ నాకు ఇప్పుడే పంపించండి. వెంటనే ఆ వైరస్ కు విరుగుడు సాఫ్ట్ వేర్ మీ ఫోన్, కంప్యూటర్లకు కు పంపించి రిపేర్ చేస్తాను."

“అయ్యో, నా వయస్సు అరవై ఏళ్లు. నాకు కంప్యూటర్ గురించి సరిగా తెలీదు. గిఫ్ట్ కార్డు ఎలా కొనాలో కూడా తెలియదు,” లక్షి సమయం కోసం సంభాషణ మరికొంత పొడిగించింది.

ఇంతలో ఏదో ఐరోపా దేశస్థుడు లాగా ఉన్నవాడు తెర మీద ప్రత్యక్ష మయ్యాడు. ఆ కాల్ సెంటర్ నడిపే వాడి లాగా ఉన్నాడు. లక్షి తో మాట్లాడుతున్న వాన్ని కంప్యూటర్ మ్యూట్ చేయమని సంజ్ఞ చేశాడు. వాడు తన కంప్యూట్ మ్యూట్ చేయడానికి బటన్ నొక్కినా, లక్షి ఆదీనంలో ఆ కంప్యూటర్ ఉండడం వల్ల, వాళ్ళ మాటలు బాగానే వినిపిస్తున్నాయి.

“ఏమి జరుగుతుంది,” ఆ కాల్ సెంటర్ నడిపే వాడు అడిగాడు.

లక్షి తో సంభాషణ జరుగుతున్న వాని ముఖంలో భయం. “ఎవరో ముసలావిడ తగిలింది. ఆన్లైన్ లో కార్డు కొనడం తెలియదు అంటున్నది.”

“అంటే నీకు జాక్పాట్ తగిలినట్లె. ఆవిడకు సహాయం చేస్తానని చెప్పి ఆవిడ క్రెడిట్ కార్డు వివరాలన్నీ లాగేయి. తెలుసు కదా డ్రిల్ – ప్రతీ క్రెడిట్ కార్డు వివరాలు అందాక, ఆ క్రెడిట్ కార్డు పని చేయలేదని మరో క్రెడిట్ కార్డు అడుగు. ఇక క్రెడిట్ కార్డు లేదన్నప్పుడు ఆఖరి క్రెడిట్ కార్డు నుండి ఆ గిఫ్ట్ కార్డు కొను. ఈ లోగా ఆ క్రెడిట్ కార్డుల వివరాలు డార్క్ వెబ్ లో అమ్మి మరింత డబ్బు చేసుకోవచ్చు.”

“సరే సార్. సరే సార్.” లక్షి తో మాట్లాడున్నతని ముఖంలో భయం. ఆ చుట్టు పక్కల వాళ్ళు కూడా భయ పడుతున్నట్లనిపించింది. ఇదివరకటి రణగొణ ధ్వని స్థానం లో నిశబ్దం.

లక్షి ఒక పక్క మాట్లాడుతూనే, మరో పక్క ఆ కాల్ సెంటర్ కంప్యూటర్ లో ఉన్న ఫైళ్లు చూడడం మొదలుపెట్టింది. పబ్లిక్ – ప్రైవేటు కీ ల మీద పని చేసే సెక్యూరిటీ గేట్వే సాఫ్ట్ వేర్ కనిపించింది.

లక్షి ఆ కంప్యూటర్ లోని మొత్తం డేట జెన్ జీరో ఇంక్ పేరు మీదున్న క్లౌడ్ స్థలంలోకి డౌన్ లోడ్ చేసేసింది.

లక్షి తన ఫోన్ మ్యూట్ లో పెట్టి, “లారెన్స్ వాళ్ళ కంప్యూటర్ లో ఈ సాఫ్ట్వేర్ చూసావా. ఈ కాల్ సెంటర్ వాళ్ళు రాన్సం సాఫ్ట్వేర్ మీద కూడా డబ్బు చేసుకుంటున్నట్టున్నారు,” అంది లక్షి .

"లక్ష్మి నువ్వు మరి కొంత సేపు వాడి తో మాటలు పెట్టుకో. నేను ఎన్రికో తో మాట్లాడి వాన్టేజ్ గ్రూప్ కంపనీ వాళ్ళను బెదిరుస్తున్న వారి సాఫ్ట్వేర్ అందిస్తున్న సందేశం తెప్పిస్తాను. ఆ సందేశం లో ఉన్న సైఫర్ టెక్స్ట్ నేరస్తులకు పంపిస్తే కానీ, వాంటేజ్ వారి కంప్యూటర్ లు ఇప్పుడున్న నిర్బంధం నుంచి బయట పడలేవు," అన్నాడు లారెన్స్.

మరో పది నిమిషాలు లక్ష్మి ఆ కాల్ సెంటర్ వాడికి తప్పుడు క్రెడిట్ కార్డు వివరాలు ఇస్తూ లాగించింది. ఇంతలో లారెన్స్ ఎన్రికో నుంచి వచ్చిన బెదిరింపు సందేశం లక్ష్మి కి పంపాడు. లక్ష్మి కి సూరినీ ఈ కాల్ సెంటర్ వాళ్ళు మోసం చేయలేదని తెలిసిపోయింది. మరెవరో చేసి ఉండాలి ఆ పని. ఈ కాల్ సెంటర్ కి సంబంధం లేదు. ప్రపంచం నలుమూలల ఈ మోసగాళ్ళు తయారు అయ్యారు. ఎరలు ఐతే సూరి ఫేస్ బుక్ లో చాలానే వేసి ఉంచింది లక్ష్మి . ఇప్పుడు కాకపోతే మరి కొన్ని రోజులలో సూరిని మోసం చేసిన వాడు దొరక్క పోడు. కానీ ప్రస్తుతం అనుకోకుండా లారెన్స్ పని చేస్తున్న వాంటేజ్ గ్రూప్ కంపనీ రాన్సమ్ కేసు పరిష్కారం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

"ఎందుకు నీ ముఖంలో భయం కనిపిస్తున్నది?" లక్ష్మి ఆ కాల్ సెంటర్ వాడికి పెద్ద్ షాక్ కలిగేలా ప్రశ్న వేసింది.

"వాట్!? నా ముఖం కనిపిస్తున్నదా? జోక్ లు వేయొద్దు. ముసలావిడ అన్నావు. ఏదో నీ మాటలలో తేడా కనిపిస్తున్నది. ముందు నీ క్రెడిట్ కార్డు తో గిఫ్ట్ కార్డు కొందాము."

మాటల ఆపి తన పని ముగించేయాలన్న ఆందోళన ఆ కాల్ సెంటర్ వాడి ముఖంలో కనిపించింది.

"నీ ముఖమే కాదు నువ్వు వేసుకున్న బ్లూ పోలో షర్ట్, నీ జీన్స్ ప్యాంట్ కూడా కనిపిస్తున్నాయి. నీ పక్కనున్న వారి ముఖాలు, దుస్తులు కూడా చెప్ప మంటావా? నువ్వు చేస్తున్న పని పెద్ద నేరం. నేను ఇప్పటికే నిన్ను, మీ వారిని మీరు చేస్తున్న పనితో బాటు రికార్డు చేసి వేసాను. నిన్ను మిగతా వారిని ఏండ్ల కొద్ది జైలు లో వేస్తారు. నా ప్రశ్నలకు జవాబులు చెప్పు, నీకు శిక్ష పడకుండా చూస్తాను," అంది లక్ష్మి .

కాల్ సెంటర్ వాడి ముఖంలో ఆందోళన తో బాటు భయం కనిపించింది.

"నువ్వు మామూలుగా ఉన్నట్లే నాతో మాట్లాడు. లేక పోతే నువ్వు భయపడిన నీ బాస్ తిరిగి వస్తే చిక్కిపోతావు. అన్నట్టు మనం మాట్లాడింది మీ బాస్ వాళ్ళు ప్రత్యక్షంగా వింటున్నా అర్థం కాకుండా నేను చేసాను. కాబట్టి నిర్భయంగా మాట్లాడు," లక్ష్మి ఆ కాల్ సెంటర్ వాడితో ఈ సారి ఒక స్నేహితురాలి లాగా సానుభూతి తో చెప్పింది.

లక్ష్మి , లారెన్స్ ఆచార్య పడేలా ఆ కాల్ సెంటర్ వాడి కళ్ళలో నీళ్ళు.

"అదేంటి ఏడుస్తున్నట్టున్నావు. మామూలుగానే ఈ కాల్ కొనసాగించు. లేక పోతే నేను సహాయ పడలేను," అంది లక్షి .

"మీ గొంతు వింటూనే కన్నీళ్లు దానంతటికీ అవే వచ్చేశాయి. చాల రోజుల తరువాత మా వాళ్ళతో మాట్లాడినట్లు ఉంది," అన్నాడు ఆ కాల్ సెంటరతను.

"ఏదో జైలు లో ఉన్నట్లు చెప్తున్నావు. ఫోన్ లో వాట్సప్, ఫేస్ బుక్ వచ్చాక వీడియో కాల్స్ ప్రపంచంలో ఎక్కడున్నా చేసుకోవచ్చు. నీకెందుకా ఫీలింగ్," అడిగింది లక్షి .

"మేడం నేను నాతో ఇక్కడ పని చేస్తున్న వారందరూ ఇరుక్కు పొయాము. సాఫ్ట్ వేర్ జాబ్ అని ఈ మారు మూల దేశం కు మేము వచ్చాము. ఇక్కడ వచ్చాక మా పాస్ పోర్ట్ ఫోన్ లు లాక్కొని ఈ కాల్ సెంటర్ లో పని ఇచ్చారు. వాళ్ళు చెప్పిన పని చేయాలి. వీళ్ళకు బంధీ లై పోయాము. నంబర్ ఇస్తాను మా వాళ్లకు ఫోన్ చేసి నా సంగతి చెప్పండి. ప్రభుత్వానికి చెప్పి మమ్మల్ని విడిపించండి"

ఎంత ఆపుకున్న, ఆ కాల్ సెంటర్ వాడి గొంతులో ఆవేదన ప్రస్పుటంగానే లక్షి కి వినిపించింది.

"నా పక్కనే ప్రభుత్వంలో పని చేసే నా ఫ్రెండ్ కూడా ఉన్నాడు. నిన్ను, నీతో పని చేస్తున్న వారిని త్వరలోనే విడిపిస్తాను. నీ మీద అనుమానం రాకుండా ఆ 99 డాలర్ల సాఫ్ట్వేర్ కొనడానికి గిఫ్ట్ కార్డు లింక్ కూడా పంపిస్తాను. కానీ నువ్వు నాకు ముందొక పనిచేయాలి."

"చెప్పండి మేడం "

లక్షి ఆ కాల్ సెంటర్ వాడి కంప్యూటర్ మొత్తం డౌన్ లోడ్ చేసుకొన్నా, తనే ప్రోగ్రాం లు వెతుక్కొని ఆ వాంటేజ్ కంపనీ సమస్య పరిష్కారం చేయాలంటే సమయం పడుతుంది. ఆ పని కూడా ఈ కాల్ సెంటర్ వాడి తో నే చేయించడం సరి అనిపించింది. ఈ కాల్ సెంటర్ వాళ్ళే ఆ కంపెనీని టార్గెట్ చేశారని తెలుస్తున్నది. ఇప్పుడు వారికే తెలియకుండా వారి చేతనే ఆ చెర తలుపులు తెరిపించడం కొంత నవ్వు తెప్పించింది లక్షి కి.

లారెన్స్ తనకు ఎన్రికో పంపిన సందేశం, లక్షి కి పంపించాడు. లక్షి మనస్సులోనే నవ్వుకుంటూ, లారెన్స్ పంపిన రాన్సం వేర్ సందేశం ఆ కాల్ సెంటరతనికి పంపించింది.

ఆ కాల్ సెంటెరతను, " ఓహ్ ఇదా. ఇలాంటి సందేశం వస్తే , మేము ఒక ప్రోగ్రాంకు ఈ సందేశం ఇస్తే, దానికి బదులు మాకు మరో అర్థం పర్థం లేని వాక్యం వస్తుంది. దానిలో అక్షరాలు, సంఖ్యలు, స్పెషల్ కారక్టర్లు ఇష్టం వచ్చినట్లు ఉంటాయి," అన్నాడు.

"లక్షి మాకు అదే కావలసింది. ఇప్పుడే నీ ప్రోగ్రాం నడిపించి మాకు ఆ సమాధాన సందేశం ఏంటో చెప్పు," అంది లక్షి .

ఆ కాల్ సెంటర్ చేస్తున్న పనులన్నీ రికార్డు చేస్తున్నది లక్షి కి. అది తన జెన్ జీరో కంపెనీకి, ఎఫ్ బి ఐ కూడా ఉపయోగ పడాలి. మరో కొద్ది నిమిషాలలో ఆ కాల్ సెంటర్ అతను లక్షి అడిగిన, ఎదురుచూస్తున్న సందేశం పంపించాడు. అది లారెన్స్ కి పంపించింది లక్షి . లారెన్స్ తనతో ఇంకా చాట్ లో ఉన్న ఎన్రికో కి ఆ జవాబు పంపించాడు.

'ఇట్ వర్క్డ్. నువ్వు పంపిన కీ ఉపయోగించి వాంటేజ్ కంప్యూటర్ లను ఆ రాన్సం వేర్ చెర నుండి విడిపించ గలిగాము. ఇక్కడ అందరికీ రిలీఫ్. గ్రేట్ వర్క్ నీకు, లక్షి కి అభినందనలు.' ఎన్రికో పంపిన టెక్స్ట్ చూసి లారెన్స్ ముఖంలో సంతోషం. లక్షి కి బొటన వేలు ఎత్తి చేయి ఊపి నవ్వాడు.

లక్షి కి కావలసిన డేట ఆ కాల్ సెంటర్ నుండి డౌన్ లోడ్ అప్పటికే చేసేసుకుంది. ఆ కాల్ సెంటర్ ను వీడియో రికార్డు కూడా చేసుకుంది. కంప్యూటర్ మ్యూట్ చేసి, ' ఇంకేమైన కావాలా? ' అని లారెన్స్ ను అడిగింది. లారెన్స్ ఆ కాల్ సెంటర్ ఉన్న లొకేషన్ గురించి అడిగాడు. లక్షి అప్పటికే ఆ లొకేషన్ కోఆర్డినేట్స్ కాల్ సెంటర్ లో ఉన్న మీడియా ఫైల్స్ నుండి పట్టుకుంది. అదే లారెన్స్ కు చెప్పింది.

ఇక మిగిలింది ఆ కాల్ సెంటర్ లో బలవంతంగా పని చేస్తున్న వారిని విడిపించడం. అది లారెన్స్ తను చూసుకుంటానన్నాడు.

లక్ష్మి కాల్ సెంటర్ అతనితో, "త్వరలోనే ఆ కాల్ సెంటర్ రైడ్ చేసి మిమ్మల్ని రక్షించడానికి ప్రయత్నాలు మొదలు పెడుతున్నాము. కొన్ని రోజులు ఓపిక పట్టు. అంత వరకు మనం మాట్లాడిన విషయాలు ఎవ్వరికీ చెప్పొద్దు. అలా చేస్తే నీకే ప్రమాదం," అంది.

"మా కాల్స్ అన్ని మానిటర్ చేస్తుంటారు. మీరన్నది నిజమే కదా. మనం మాట్లాడింది ఈ కాల్ సెంటర్ అధికార్లు వినలేరు కదా? నేను మీరు పంపిన సందేశం నా కంప్యూటర్ మీద నడపడం, వారికి తెలియదు కదా?"

"దాని గురించి నువ్వు బయపడొద్దు. మన సంభాషణ ఇప్పుడు ప్రత్యక్షంగా వింటున్నా అది నీకు నాకు మాత్రమే వినపడేటట్లు మన లైను ఎన్ క్రిప్ట్ చేసాను. నేను ఈ కాల్ కట్ చేసిన వెంటనే మన కాల్ వివరాలు ఏమీ మీ దగ్గర ఉండవు. నీవు మా కోసం పని చేసిన వివరాలు కూడా పూర్తిగా డిలీట్ అయ్యిపోతాయి. ఆ పనులన్ని నేను ఉపయోగిస్తున్న సాఫ్ట్వేర్ చేస్తుంది. నేను కూడా మరో సారి చెక్ చేస్తాను. మరో సారి నువ్వు పని చేయబోయే కంపెనీ వివరాలు తెలియకుండా మీ దేశ తీరాలు వదలొద్దు. గుడ్ లక్," అని లక్ష్మి లైన్ కట్ చేసింది.

లారెన్స్, లక్ష్మి దగ్గరికి వచ్చి ఒక పెద్ద హగ్ ఇచ్చి ముద్దు పెట్టాడు. " గ్రేట్ జాబ్ లక్ష్మి . సూరి కేసు గురించి పరిశోధిస్తూ, అనుకోకుండా ఇంత పెద్ద రాన్సమ్ కేసు సాల్వ్ చేసావు. అదీ మా ఇంట్లో, నా చిన్న నాటి గది లో జరగడం ఎంత సంతోషంగా ఉందో తెలుసా," అన్నాడు లారెన్స్.

"మీ ఇంట్లో మంచి వైబ్స్ ఉన్నాయి లారెన్స్. నాకు ఆ రాన్సమ్ కేసు కంటే, ఆ మోసపోయిన కాల్ సెంటర్ ఉద్యోగులను రక్షించ గలగడం ఇంకా సంతోషంగా ఉంది. రక్షిస్తాము కదా?"

"అక్కడ పని చేస్తున్న వారిలో ఒక్కరు అమెరికన్ అయినా, వెంటనే రైడ్ చేసి రేపటి కల్లా ఇక్కడుంటే టట్లు చేయగలను. కానీ ఇప్పుడు హ్యూమన్ ట్రాఫికింగ్ అని ఆ కాల్ సెంటరతని దేశానికి వివరాలు పంపిస్తాను. తరువాత ఏమౌతుంది అన్నది ఆ దేశ ప్రభుత్వమే నిర్ణయించాలి."

"అలా అయితే వాళ్ళని విడిపించడానికి సమయం పడుతుందేమో. నేను మాట్లాడి నతను తన వాళ్ళ ఫోన్ నంబర్లను ఇచ్చాడు. నేను ఫోన్ చేసి చెప్తాను. వాళ్ళు కూడా ప్రభుత్వం మీద కొంచెం ఒత్తిడి పెట్టొచ్చు. ఇంతకూ ఆ సూరి విషయమేమైందో. లెట్ మి చెక్," అంటూ సూరికి ఫోన్ చేసింది లక్ష్మి . సూరి కి పొద్దున పది గంటలు అయ్యి ఉండాలి.

"సూరి, ఎలా ఉన్నావు. నీవు పోగొట్టుకున్న డబ్బు సంగతేమిటి?"

“నువ్వు చెప్పిన సలహా పని చేసింది, లక్ష్మి . బ్యాంక్ వాళ్లకు వెంటనే ఫిర్యాదు చేసాను. వాళ్ళు ఆ అవతలి బ్యాంక్ అధికారులతో మాట్లాడి ఆ డబ్బు ను అక్కడే నిలిపేశారు. ఆ అకౌంట్ కూడా ఫ్రీజ్ చేసారు. “

“డబ్బు పోయిన వెంటనే ఫోన్ చేసావు. దొరికిన వెంటనే కూడా చెప్పాలిగా,” లక్ష్మి నవ్వుతూ, నిష్టూరంగా అంది.

“నువ్వు బిజీ గా ఉంటావేమో, సమయం కాదేమో అనుకున్న.”

“చిన్నప్పటి నుంచి చూస్తున్న. నీ సంగతి తెలియదా. మరచి పోయి ఉంటావు. ఇక నైనా జాగ్రత్తగా ఉండు,” ఫోన్ పెట్టేసింది లక్ష్మి .

మరుసటి రోజు పొద్దున్న లక్ష్మి లారెన్స్ లు తిరిగి డే మాయిన్ ఎయిర్పోర్ట్ కు పోవడానికి తొందరగానే లేచారు. బ్లేక్ ఫ్రైడే డీల్స్ కని ఆ ఊరు కూడా తొందరగానే లేచింది.

వీడ్కోలు తీసుకోవడానికి లారెన్స్ బార్ట్ ను హగ్ చేసుకున్నాడు.

“లక్ష్మి మంచి పిల్ల, లారెన్స్. మళ్ళీ దొరకదు. నిన్ను వదిలి పోకుండా గట్టిగా పట్టుకో.” అని భుజం తట్టాడు బార్ట్. జూలియా కూడా అదే మాట అంది, లారెన్స్ ను హగ్ చేసు కొని.

ఆ మాటలు చూచాయగా విన్న లక్ష్మి , తన బుగ్గల మీది ఎరుపును, జూలియా, బార్ట్ లను హగ్ చేసి వీడ్కోలు తీసుకున్నప్పుడు దాచ లేక పోయింది. అది వాళ్ళిద్దరికీ, లారెన్స్ కు మరీను, మరింత అందంగా కనిపించింది.

Post your comments